క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నరసరావుపేట: సబ్‌డివిజన్ పరిధిలో శనివారం అన్నీ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతులను దృష్టిలో పెట్టుకొని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.ఏడుకొండలు శుక్రవారం వెల్లడించారు. నరసరావుపేట పట్టణం, రూరల్ పరిధిలో అన్నీ గ్రామాలకు సరఫరా నిల్చిపోతుందని పేర్కొన్నారు.

ఈపూరు: మండలంలోని ఊడిజర్ల, ముప్పాళ్ల, కొచ్చెర్ల, ఈపూరు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్‌ల్లో, 11 కేవీ, 33 కేవీ, ఎల్‌టీ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

రొంపిచర్ల: మండలంలో బుచ్చిపాపన్నపాలెం, రొంపిచర్ల, సుబ్బయ్యపాలెం, మర్రిచెట్టుపాలెం గ్రామాలలో గల విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాలలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలి పారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందన్నారు. మండలంలో విద్యుత్ వినియోగదారులు, గ్రామస్తులు తమకు సహకరించాలని కోరారు.

చిలకలూరిపేట: సబ్ స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏడీఈ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నూజెండ్లలో జగనన్నకు చెబుదాం



వినుకొండ(నూజెండ్ల): మండల కేంద్రమైన నూజెండ్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శేషిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా ఇంటి వద్ద నుంచే 1902 టోల్ ఫ్రీ నంబరు ద్వారా సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం బంగారు తల్లి కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.రవికుమార్, ఎంపీడీవో వీరభద్రాచారి, తహసీల్దార్ మధుబాబు, ఎంఈవో సాంబశివరావు, సర్వేయర్ చండీరాణి, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తమ్ముడిపై అన్న దాడి

నాదెండ్ల: మండలంలోని సాతులూరు గ్రామంలో తమ్ముడిపై అన్న అతని కుటుంబ సభ్యులు దాడి చేసిన ఘటనలో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ బలరామిరెడ్డి తెలిపిన వివరాల మేరకు... ఈనెల 9న ఉదయం 6 గంటలకు కోట సుబ్బారావుపై అన్న కృపానందం అతని భార్య వారి కుమారుడు ప్రభాకర్ దాడికి పాల్పడ్డారు. గేదెలు తమ గడ్డివామి తిన్నాయంటూ ఇరు కుటుంబాల మధ్య చిచ్చురాజుకుంది. దీంతో దాడి చేసినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు పొట్టేళ్లు అపహరణ

నాదెండ్ల: గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి సాతులూరు గ్రామంలోని రెడ్డి పేరంటాళ్లమ్మ తల్లి ఆలయం సమీపంలో గురువారం అర్ధరాత్రి రెండు పొట్టేళ్లు అపహరణకు గురయ్యాయి. బాధితుడు బిజ్జం వెంకట్రావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడేళ్ల నుంచి తాను రెండు పొట్టేళ్లను సాగు కుంటున్నానని, గురువారం అర్ధరాత్రి రెండు పొట్టేళ్లు చోరీకి గురయ్యాయన్నారు. వీటి విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటాయని తెలిపాడు.

ప్లాస్టిక్ గ్లాసులు సీజ్

నరసరావుపేట: జొనపాడు గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గ్లాసులను సీజ్ చేసినట్లు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ సుధా కురబ శుక్రవారం తెలిపారు. ఆ గ్రామంలోని పాలిమర్స్ ఇండస్ట్రీని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగిందన్నారు. అనుమతిలేని గ్లాసులను గుర్తించి పంచాయతీ, సెక్రటరీ, వీఆర్వోల సమక్షంలో సీజ్ చేశామన్నారు.

పాలవెల్లువ రుణమేళా

ఈపూరు: మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో గ్రామాల్లో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో జగనన్న పాలవెల్లువలో భాగంగా రుణమేళా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పశువైద్యులు డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా డెయిరీకి పాలు పోయడం ద్వారా ఆర్థికంగా లాభపడతారని అన్నారు. అలాగే పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా పాడిరైతులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వీవోఏలు, ఎండీహెచ్ఎస్‌లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఇంటికీ వైద్యం

- ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి
- పాలపాడురోడ్డు వైద్యశిబిరంలో 407 మందికి వైద్యపరీక్షలు



పాలపాడు రోడ్డు వైద్యశిబిరంలో వైద్యసిబ్బందికి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ వైద్యం తీసుకెళ్లి ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పాలపాడురోడ్డులో 22, 23, 24 వార్డులకు సంబంధించి పాలపాడురోడ్డులో గల 23వ వార్డు సచివాలయం ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైద్యాధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటుచేసిన ఓపీ విభాగం, మందుల పంపిణీ, కళ్ల పరీక్ష, వైద్య పరీక్షలు, రక్తపరీక్షల విభాగాలను పరిశీలించారు. రోగులు, డాక్టర్లు, వైద్యసిబ్బందితో మాట్లాడారు. వైద్యశిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ సేవలు పూర్తయ్యేంత వరకు డాక్టర్లు, సిబ్బంది ఉండి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వ్యవహరించాలన్నారు. వైద్యశిబిరంలో తమ ఆరోగ్య సమస్యలు చూపించుకునేందుకు 407 మంది వార్డు ప్రజలు ఓపీ నమోదు చేసుకున్నారు. వైద్యశిబిరంలో ఎముకలు, కీళ్లవైద్యులుగా డాక్టర్ ఫార్హుక్ పర్వీజ్, స్త్రీల ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ డి.కోటేశ్వరి, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర డాక్టర్లు ప్రియాంక, మేఘన రోగులను పరీక్షించి బ్లడ్‌టెస్టులు, మందులను రాశారు. ఈ సందర్భంగా వైద్యశిబిరం పర్యవేక్షణ అధికారి డాక్టర్ గోపిరెడ్డి హర్షవర్ధన రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీవో సీవో రాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహార పదార్థాలతో చేసిన పిండి వంటలను ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, ఎం.ఇ.కనకారావు, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, వార్డు నాయకులు సానికొమ్ము సుబ్బారెడ్డి, కాకుమాను సదాశివరెడ్డి, పూనూరి కోటిరెడ్డి, పాలిమేర వెంకటరెడ్డి సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

పమిడిపాడులో...

నరసరావుపేట రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌ఏ హనీఫ్ తెలిపారు. మండలంలోని పమిడిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్, తహసీల్దార్ రమణానాయక్, ఈవోపీఆర్‌డీ విజయ కుమార్‌లు ప్రారంభించారు. వైద్య శిబిరానికి 624 మంది హాజరుకాగా వీరిలో 278 మంది మహిళలు, 322 మంది పురుషులు, 24 మంది విద్యార్థులు ఉన్నారు. కోటప్పకొండ, పమిడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మమతాప్రియ, డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక, గైనకాలజిస్ట్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీలు సేవలు అందించారు.

పువ్వాడ గ్రామంలో...

వినుకొండ(నూజెండ్ల): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలంలోని పువ్వాడ గ్రామంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జడ్పీటీసీ జడ్డా సుబ్బులు రామయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, మండల పార్టీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, చిన్నతరహా పరిశ్రమల డైరెక్టర్ తలారి ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పువ్వాడ సర్పంచ్ భిక్షాలు, డి. ఆంజనేయులు, బాబు, జక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మణికా నాగేశ్వర రావు, మల్లాది నాగేశ్వరరావుతో పాటు వైద్యులు, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొమ్మరాజుపల్లిలో ...

ఈపూరు: మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రకాల జబ్బులకు వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి కొండవర్జు నాగేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉన్నవలో..

యడ్లపాడు: ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని నిజం చేస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని సర్పంచ్ దంటూ సరళ చెప్పారు. మండలంలోని ఉన్నవ గ్రామం జెడ్పీహైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఉన్నవ, మర్రిపాలెం గ్రామాల నుంచి ఈ క్యాంపునకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ముందుగా శిబిరంలోని వివిధ స్టాల్స్‌ను సర్పంచ్, ఉప సర్పంచ్ చాగంటి శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సామినేని రాఘవయ్య, గుత్తి సింగయ్య, యడ్లపల్లి శ్రీరామమూర్తి,దంటూ రామారావు లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. . కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వరూధిని, పీహెచ్‌సీ సీహెచ్‌వో ఎస్ పున్నారావు, పంచాయతీ కార్యదర్శి జయబాబు ఉన్నారు.

కనపర్రు గ్రామంలో...

నాదెండ్ల: రాష్ట్రప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. మండలంలోని కనపర్రు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. సర్పంచ్ పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనపర్రు, నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కవితా అనసూయాదేవి, డాక్టర్ ప్రియాంక హాజరయ్యారు.

కర్లకుంటలో

నరసరావుపేట: రొంపిచర్ల మండలంలోని కర్లకుంట గ్రామంలో శుక్రవారం వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన 379మంది పురుషులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు వైద్యపరీక్షలకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. గైనకాలజీ డాక్టర్ ఎం.తేజశ్వనీ, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.అనిరుధ్, రెడ్డిపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళీధర్, రొంపిచర్ల డాక్టర్ స్వాతి వైద్యసేవలను అందజేశారు. ఆరోగ్య విస్తర్ణాధికారి ఎస్ఎస్.సురేష్‌కుమార్ శిబిరాన్ని పర్యవేక్షించగా సర్పంచు డి.కోటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు.



పాలపాడురోడ్డు వైద్యశిబిరంలో రోగులకు బీపీ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



పాలపాడురోడ్డులో కళ్లపరీక్షలు చేయించుకునేందుకు వేచి ఉన్న ప్రజలు



పమిడిపాడులో వైద్యశిబిరానికి హాజరైన వృద్ధులు



ఉన్నవలో జేఏఎస్ క్యాంపును లాంఛనంగా ప్రారంభిస్తున్న సర్పంచ్ సరళ



వైద్యశిబిరంలో కళ్లజోళ్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు

ఆరోగ్యమే మహాభాగ్యం

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: ఆరోగ్యమే మహాభాగ్యమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కారుమంచి గ్రామసచివాలయ పరిధిలో ఎంపీపీ స్కూలు ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తొలిత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల మందుల స్టాల్స్ స్వయంగా పరిశీలించి వైద్యులకు పలు రకాల సూచనలు చేశారు.

ఈశిబిరంలో 549 మంది రోగులతో పాటు గర్భిణులు, బాలింతలు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, సర్పంచ్ మల్లాపరపు విశ్రాంతం, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, కారుమంచి సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, మండల ప్రత్యేక అధికారి యం.వెంకటరెడ్డి, ఎంపీడీవో సీతారామయ్య, వైద్యాధికారులు ఆర్.రాధాకృష్ణన్.పి.సింధుజ, చాంద్‌బాషా, వంశీనాధ్,నటరాజన్, సూపర్‌వైజర్లు ఏడుకొండలు,ఉమాదేవి, పాల్గొన్నారు.



కారుమంచిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

కిశోర బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

తల్లిదండ్రులతో పాటు సంబంధితశాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

బొల్లాపల్లి: బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి ఎస్. ఓబుల్‌నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కె.జి.బి.వి., జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం బంగారుతల్లి కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. బాలికలకు సంబంధించి రక్త పరీక్షల ప్రోగ్రెస్ రిపోర్టును పరిశీలించి వారికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కిశోర బాలికలకు ఆరోగ్యంపై ప్రతిష్టాత్మకంగా కార్యాచరణ చేపట్టిందన్నారు. కలెక్టర్ ప్రత్యేకంగా బంగారుతల్లి కార్యక్రమంపై శ్రద్ధ చూపాలనే వారి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. బాలికల్లో నెలకొన్న రక్తహీనత నివారణపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపే విధంగావారికి అవగాహన కల్పించే బాధ్యత అధికారులదేనని అన్నారు. ప్రతి మూడు నెలలకోసారి రక్త పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు వారిలో ఆరోగ్యంపై మెరుగుదల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్తం తక్కువగా ఉన్న బాలికలు వైద్యుల సూచనల మేరకు మందులు వాడటం, పౌష్టికాహారం భుజించాలన్నారు. బంగారుతల్లి కార్యక్రమంలో 10 నుంచి 19 సంవత్సరాల బాలికల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బత్తిరాములు, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ డి.గోవిందునాయక్, జెడ్పీటీసీ ఆర్. బీమీబాయి కృష్ణానాయక్, తహసీల్దార్ ఎస్.దుర్గేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్ జిలానీబాషా, ఎంఇఓ 2 కె. పార్వతి, జెడ్పీ మోడల్ స్కూల్ హెచ్‌ఎంలు కె. అపర్ణ, వి.పద్మావతి, మెడికల్ ఆఫీసర్ పి.శంకర్‌నారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు షేక్ మస్తాన్‌బీ, ఆర్. పద్మజారాణి, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రక్త హీనతపై అవగాహన ఉండాలి

చిలకలూరిపేటటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చిలకలూరిపేట మండల తహసీల్దార్ జి.సుజాత చెప్పారు. శుక్రవారం మండలంలోని బొప్పూడి గ్రామంలో ఎస్‌పీఎస్ అండ్ జీవీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బంగారుతల్లి హిమోగ్లోబిన్ పోగ్రాస్‌కార్డ్స్ ఆవిష్కరణలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. రక్తహీనత లేకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ప్రతిమూడు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం బి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అధికారులు, బాలికలు

రొంపిచర్లలో...

రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం బంగారు తల్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు బంగారు తల్లి కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించి బంగారు తల్లి కార్డులు పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన పాదర్తి శివకోటి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ వారు పాఠశాలకు నాలుగు ఫ్యాన్లు బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియ్యం సుభానీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.శశిదేవి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ తవనం రామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వినుకొండలో అవగాహన

వినుకొండ(నూజెండ్ల) : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బంగారు తల్లి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బంగారు తల్లి బ్రోచర్‌ను ప్రత్యేకాధికారి శ్రీరాములు, ఎంఈవో జఫ్రుల్లా, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో మంగాపుర నాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకయ్య తదితరులు ఆవిష్కరించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రొంపిచర్లలో బంగారు తల్లి కార్డులతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు

కారుమంచిలో....

శావల్యాపురం: ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలల్లోని బాలికల్లో ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మండల ప్రత్యేక అధికారి యం. వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కారుమంచి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాల్లో బాలికలకు బంగారు తల్లి రక్తహీనత (హిమోగ్లోబిన్) ప్రోగ్రాస్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 15 గ్రామపంచాయతీలో 963 మంది బాలికలను గుర్తించామని అందరికీ బంగారు తల్లి కార్డులను పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఎంఈవో పుసులూరి లలితాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నవలో...

యడ్లపాడు: పోషకాహార లోపంతో విద్యార్థినుల్లో రక్తహీనత సమస్యలు తలెత్తుతున్నాయని ఉన్నవ గ్రామ ప్రజాప్రతినిధులు, యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు తెలిపారు. శుక్రవారం ఉన్నవగ్రామం జెడ్పీహైస్కూల్లో బంగారుతల్లి కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. బాలబాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య వివరాలను తెలిపే ధృవీకరణ పత్రాలు విద్యార్థులకు అందజేశారు. ఆయా విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించాక వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తామన్నారు.



కృష్ణవేణి కళాశాలను సందర్శించిన నాక్ బృందం

నరసరావుపేట ఈస్ట్: కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో గురు, శుక్రవారాలలో రెండు రోజుల పాటు యుజీసీ ఆధ్వర్యంలోని నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) బృందం పర్యటించింది. నాక్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ మీనా చింతమనేని, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హర్‌భజన్ బన్సల్, సభ్యుడు ప్రొఫెసర్ అజయ్ అగర్‌వాల్‌తో కూడిన ముగ్గురు సభ్యుల బృందం రెండు రోజుల పాటు కళాశాలలోని భోదన, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్స్, క్రీడా ప్రాంగణం, మౌళిక సదుపాయాలు, అధ్యాపకుల భోదనా సామార్థ్యం, భోదనా నైపుణ్య పరికరాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేశారు. కళాశాల పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి కళాశాల విద్యార్థులకు అందించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎం.ఆర్.శేషగిరిరావు, కె.నాసరయ్య, పి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

వినుకొండ(నూజెండ్ల): స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన న్యాక్ (ఎన్ఏఏసీ) బృందం సందర్శించింది. ఈ త్రిసభ్య బృందానికి ఎస్‌జీటీ విశ్వ విద్యాలయం న్యూఢిల్లీకి ఉపకులపతిగా పనిచేసిన ప్రొఫెసర్ షరీఫ్ అహమ్మద్ చైర్‌పర్సన్‌గా, బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం లక్నోకు చెందిన చరిత్ర విభాగపు ఆచార్య ఎస్.విక్టర్‌బాబు, ఎన్‌కేఎస్ ఆదర్శ కళాశాల మహారాష్ట్ర ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ ధన నాటేలు మెంబర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు కళాశాలలోని వసతులను, కళాశాల సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం కళాశాల పూర్వవిద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులతో విడివిడిగా సమావేశమై కళాశాల పనితీరుపై ఆరా తీశారు.



నాక్ బృందానికి భోధనా పరికరాలను వివరిస్తున్న అధ్యాపకురాలు ఎస్.శ్రీదేవి

సమన్వయంతో పనిచేయాలి

బొల్లాపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్ జిలానీ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తాగునీరు, విద్యుత్ సమస్యలు, వ్యవసాయ, ఉపాధిహామీపథకం తదితర శాఖలకు సంబంధించి పలుఅంశాలపై చర్చించారు. అధికారులు ఆయాశాఖల పనితీరుపై చేపట్టిన అంశాలు, తీసుకున్న చర్యలు గురించి వివరించారు. మండలంలోని 20 గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొందని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రాఫ్ట్ నమోదు, ఈకేవైసీ నమోదుపై వ్యవసాయ అధికారి శ్రద్ధ చూపాలని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. వెలుగు పథకంలో డ్వాక్రా సంఘాలకు రుణాలు వసూళ్లు తదితర అంశాలపై సీసీ, ఏపీఎంలు నిర్లక్ష్యం విడనాడి, విధి నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు తుమ్మాకోటిరెడ్డి, బడిపాటి మరియమ్మ, జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ డి. గోవిందునాయక్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తి గురవయ్య, జెడ్పీటీసీ బీమీబాయి కృష్ణానాయక్, తహసీల్దార్ ఎస్. దుర్గేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

DATE OF BIRTH CHANGE

KASU ARUNA w/o KASU VENKATESWAR REDDY, old Date of Birth is **(06-07-1990)**, Lingamguntla Agraharam, Narasaraopet mandal, Palnadu dist, AP .As per of my Aadhar and Pan Card my Date of Birth is **(06 -07-1992)**.

CHANGE OF NAME

KASU MURTHIMMA (Old Name) w/o **K.BASIVI REDDY** (late) D.No: 1-55, Lingamguntla Agraharam, Narasaraopet mandal, Palnadu (dist), AP. My Name has been Changed to **KASU MURTHAMMA.** (new name). Here after my name is **KASU MURTHAMMA.**

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

చిలకలూరిపేట: నీటి ఎద్దడి తలెత్తకుండా మంచి నీటి చెరువులను సాగర్ జలాలతో నింపేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. సాగర్ కుడికాల్వకు నీరు విడుదల చేసిన నేపథ్యంలో పట్టణానికి మంచి నీరు సరఫరా చేసే చెరువులను మున్సిపల్ అధికారులతో కలసి శుక్రవారం పరిశీలించారు. చెరువులను నింపేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటార్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, డీఈఈ తోట వెంకటరమణ, ఏఈ శ్రీనివాసరావు, 32వ వార్డు కౌన్సిలర్ బిట్రా రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి చెరువు పరిశీలిస్తున్న, షేక్ రఫాని

విశిష్ట పురస్కారం అందజేత

వినుకొండ(నూజెండ్ల) : మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని జాషువా కళాప్రాంగణం నందు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జాషువా పద్యాల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సమాఖ్య అధ్యక్షులు సీహెచ్. జాన్‌సుందరరావు సీనియర్ న్యాయవాది పి.జె.లూకా, జి.కమలారామ్, రామాంజనేయులు, హనుమంతరెడ్డి, రవికుమార్, యోహాను తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేయించుకోవాలి...

చిలకలూరిపేట:రక్తహీనత తలెత్తకుండా ఆడపిల్లలందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. బంగారుతల్లి పథకంలో భాగంగా పట్టణంలోని బీఆర్ ఐజీ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.